# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
# మాదిరి ప్రశ్నాపత్రం

సమయం : 2 ½ గం॥

విద్యార్థి పేరు : ......................    విషయం : సామాన్యశాస్త్రం

రోల్ నెంబర్ : ......................    తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

## I. విషయావగాహన

1. అన్ని ఆహార అంశాలున్న ఆహార పదార్థాల జాబితాను రాయండి.
2. పసుపు రుద్దిన కాగితంపై వేయబడిన క్షార స్వభావ ద్రవ పదార్థాలు ఎలాంటి ప్రభావం చూపుతాయి?
3. నత్రికామ్లంలో కోడిగుడ్డు పొట్టు వేస్తే ఏమవుతుంది?
4. కకూన్లను వేడి చేయకపోతే ఏమవుతుంది?
5. సీత దారానికి చివర రాయి కట్టి, గిరగిరా తిప్పింది. దానిలో ఏయే చలనాలుంటాయో రాయండి.

## II. ప్రశ్నించటం, పరికల్పనలు చేయటం

1. స్వాతి థర్మామీటరును కొద్దిసేపు వేడి నీటిలో ఉంచి, బయటకు తీసి, ఉష్ణోగ్రతను గుర్తించింది. స్వాతి చేసిన పద్ధతి సరైనదేనా? ఎందుకు?
2. మీరు తరచుగా ఐస్‌క్రీం తింటుంటారు. దాని ఉష్ణోగ్రత ఎంత ఉంటుందో ఊహించండి.
3. కొన్ని ప్రాంతాలలో ఎండాకాలం గడపడం కష్టం అంటారు. ఎందుకలా అంటారో కారణాలు తెలపండి.

## III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

1. మందార పూవును ద్రవ సూచికగా ఉపయోగించి, రోజు వారీ ఉపయోగించే పదార్థాల ఆమ్ల, క్షారత్వ ధర్మాల్ని ఏ విధంగా గుర్తించగలవు?

లేదా

సెప్టెంబర్ నెల వరకు జరిగిన ప్రయోగాలు / క్షేత్ర ప్రయోగాలలో ఏదైనా ఒక దానిని పరీక్షించి సంబంధిత ఉపాధ్యాయులు ఆయా విద్యార్థులకు గ్రేడ్ ఇవ్వాలి.

## IV. సమాచారసేకరణ - ప్రాజెక్టు పనులు

1. చలనంలో ఉన్న జీవ, నిర్జీవ వస్తువుల బొమ్మలను సేకరించి స్క్రాప్ బుక్‌లో అతికించండి. ప్రతి బొమ్మ కింద అది ఏ రకమైన చలనమో రాయండి. ఈ కృత్యాన్ని చేసిన తీరును బట్టి ఆయా విద్యార్థికి గ్రేడ్ ఇవ్వాలి.

లేదా

సంబంధిత ఉపాధ్యాయులు సెప్టెంబర్ నెల వరకు విద్యార్థులు పాల్గొన్న ప్రాజెక్టు పనులలో ఒక దానిని మదించి గ్రేడ్ ఇవ్వాలి.

## V. బొమ్మలు గీయడం - నమూనాలు తయారు చేయటం

జూలై నెలలో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కింది విధంగా ఉన్నాయి.

| వారము | గరిష్ఠ ఉష్ణోగ్రత | కనిష్ఠ ఉష్ణోగ్రత |
|---|---|---|
| మొదటి వారం | 34.2ºC | 27.5ºC |
| రెండవ వారం | 32.1ºC | 25.ºC |
| మూడవ వారం | 29ºC | 23.3ºC |
| నాలుగవ వారం | 26.ºC | 22.4ºC |

ఈ వివరాలను కమ్మీ చిత్రం రూపంలో చూపండి.

## VI. సౌందర్యాత్మక స్పృహ - విలువలు ప్రశంస

1. వర్షం కురిసేటప్పుడు మీ అనుభూతుల్ని వర్ణించండి.
2. మీకు అందుబాటులో ఉన్న కూరగాయలతో ఒక బొమ్మను తయారు చేయండి లేదా గీయండి.

## VII. జీవ వైవిధ్యం - నిజజీవిత అన్వయం

1. కరెంటు లేకపోతే ప్రపంచం ఆగిపోయినట్లు అనిపిస్తుంది. కారణాలు రాయండి.
2. నీరు శరీరానికి ఎలా ఉపయోగపడుతుంది?
3. విద్యుత్ వలయాన్ని మూసివేయటానికి ఏం కావాలి?

# పరిసరాల విజ్ఞానం
# 7వ తరగతి
# టర్మినల్ పరీక్ష భారత్వ పట్టిక

| క్ర.సం. | యూనిట్ పేరు | As1 | As2 | As3 | As4 | As5 | As6 | As7 | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఆహారంలోని అంశాలు | 1 | - | - | - | - | 1 | 1 | 3 |
| | ఆమ్లాలు - క్షారాలు | 1+1 | - | 1 | - | - | - | - | 3 |
| | పట్టు - ఉన్ని | 1 | - | - | - | - | 01 | - | 2 |
| | చలనం - కాలం | 1 | - | - | 1 | - | - | - | 2 |
| | ఉష్ణం | - | 1+1 | - | - | 01 | - | - | 3 |
| | వాతావరణం - శీతోష్ణస్థితి | - | 1 | - | - | - | 01 | - | 2 |
| | విద్యుత్ ప్రవాహం ఫలితాలు | - | - | - | - | - | - | 1+1 | 2 |
| | **మొత్తం** | **5** | **3** | **1** | **1** | **1** | **3** | **3** | **17** |